ChimataMusic.com
Patha Patala Parnasala

# నేల మీది జాబిలీ.. నింగిలోని సిరిమల్లి

చిత్రం: రాజా రమేష్ (1977)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నేల మీది జాబిలీ.. నింగిలోని సిరిమల్లి..

నా చెలీ.. నెచ్చెలీ..

చేరుకో రావా నా కౌగిలీ

నేల మీది జాబిలీ..

నింగిలోని సిరిమల్లి..

నా చెలీ.. నెచ్చెలీ..

చేరుకో రావా నా కౌగిలీ

ChimataMusic.com
Patha Patala Parnasala

నేల మీది జాబిలీ..

చరణం 1:

పిలిచెను కౌగిలింత రమ్మనీ.. ఉండిపొమ్మనీ

తెలిసెను పులకరింత ఇమ్మనీ.. దోచి ఇమ్మనీ

మనసుకు వయసు వచ్చు తీయనీ రేయినీ..

ఆ ఆఆ..

వయసుకు మతిపోయి పొందనీ హాయినీ

తొలిముద్దు ఇవ్వనీ.. మరుముద్దు పొసగనీ

మలిముద్దు ఏదనీ మైమరచి అడగనీ

నేల మీది జాబిలీ..

నింగిలోని సిరిమల్లి..

నా చెలీ.. నెచ్చెలీ..

చేరుకో రావా నా కౌగిలీ

నేల మీది జా..బిలీ..

చరణం 2:

వెన్నెల తెల్లబోయి తగ్గనీ.. తనకు సిగ్గనీ

కన్నులు సిగ్గు మాని మొగ్గనీ.. కలలు నెగ్గనీ

తరచిన మల్లెలు ఫక్కుమనీ నవ్వనీ

పగటికి చోటివ్వక ఉండనీ.. రాత్రినీ

ChimataMusic.com
Patha Patala Parnasala

దీపాలు మరగనీ..

ఆఆ ఆఆ ఆ

తాపాలు పెరగనీ

రేపన్న దానినీ ఈపూటే చూడనీ

నేల మీది జాబిలీ..